గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ చల్లా కొండా రామ్

రిట్ పిటిషన్ సంఖ్య. 25650/2017

**<u>ఉత్తర్వు:</u>**

హైదరాబాద్ లోని ఎంప్లాయీస్ ఇన్సూరెన్స్ కోర్ట్ చైర్మన్ -కమ్-ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ -1 (సంక్షిప్తంగా, "ట్రిబ్యునల్") వారు తేదీ . 21.07.2017 నాడు జారీ చేసిన తిరస్కరణ ఉత్తర్వులను సవాలు చేస్తూ రిట్ పిటిషన్ దాఖలైంది.

మొదటి ప్రతివాది ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ (క్లుప్తంగా "చట్టము") 1948 చట్టములోని విభాగము 45-ఎ క్రింద తేది .03-08-2015 నాడు జారీ చేసిన ఉత్తర్వులో పిటిషనర్ రూ.96,525/- ను, తేది.01-07-2010 నుండి 31-03-2011 వరకు, ఈ ఉత్తర్వులు అందిన 15 రోజులలోపు చెల్లించాలని, అలా చేయని పక్షములో, చట్టములోని విభాగము 45-సి ప్రకారము ఆ పైకము రాబట్టబడునని అదేశించెను . అట్టి ఉత్తర్వును సవాల్ చేస్తూ పిటిషనర్ అప్పీలును దాఖలు చేసెను . అప్పీలుతో పాటు ఐ.ఎ.సంఖ్య.1096/2017 అప్లికేషన్ కూడా చట్టములోని విభాగము 75(2బి) క్రింద పిటిషనర్ దాఖలు చేస్తూ తేది . 03-08-2015 నాడు జారీ చేసిన ఉత్తర్వు ప్రకారము డిపాజిట్ చేయవల్సిన పైకము రద్దు చేయాలని , లేదా తగ్గించాలని , అట్టి

ఉత్తర్వుకు వ్యతిరేకముగా పిటిషనర్ అప్పీలును దాఖలు చేసెను . కానీ, అట్టి అప్పీలును త్రోసి పుచ్చిరి. దానిని ప్రశ్నిస్తూ ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలు చేయబడినది.

ట్రిబ్యునలుకు విశేషాధికారము ఉన్నప్పటికీ, డిపాజిట్ చేయాలని ఆదేశించిన పైకమును 50% శాతము రద్దు చేయాలని పిటిషనర్ చేసిన అభ్యర్థనను పరిగణించలేదు .మరియు విచక్షణాధికారమును ఉపయోగించుటలో ట్రిబ్యునల్ విఫలమైనది వివాదాంశమైన అట్టి ఉత్తర్వును తెరచి చూడగా 50% డిపాజిటును రద్దు చేయాలని పిటిషనర్ చేసిన అభ్యర్థనను ట్రిబ్యునల్ పరిగణించినట్లుగా చెప్పబడలేదు.

ఆ పరిస్థితులలో, రిట్ పిటిషన్ ను పరిష్కరించుచూ , పిటిషనర్ రూ.40,000/- (నలభై వేల రూపాయలు మాత్రమే ) చెల్లించినపుడు, పిటిషనర్ వేసిన అప్పీలును నంబరు చేయాలని , మరియు అప్పీలును వీలైనంత త్వరగా పరిష్కరించాలని, ట్రిబ్యునల్ ను ఆదేశించెను. ఈ రిట్ పిటిషనుకు సంబంధించిన మిగతా పిటిషన్లు ఏవైనా ఉంటే అవి కూడా ముగించబడతాయి . ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

**చల్లా కోడండా రామ్, న్యాయమూర్తి**

తేదీ: 04.08.2017,